# కృష్ణా నగర్‌లో మహిళలతో మ్యూజికల్ చైర్



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 06 (ప్రజా మంటలు):** బోలక్‌పూర్‌పద్మారావు నగర్ పరిధిలోని కృష్ణా నగర్ కాలనీలో ఉన్న సరస్వతి దేవి అమ్మవారి గుడి ప్రాంగణంలో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహిళలతో మ్యూజికల్ చైర్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా నగర్ కాలనీకి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. మహిళా టీం లీడర్లు కేవీ లలిత, శీలం ప్రభావతి సమర్థవంతంగా నాయకత్వం వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారి చొరవతో మహిళల భాగస్వామ్యం ప్రశంసనీయంగా నిలిచింది. ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శులు నెమలి ఆనంద్, రమేష్ రామ్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, ఎక్కాల శ్రీనివాస్, గుండు రఘురాం, బన్సీలాల్ పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కె.వి.ఆర్ రావు, కె.వి.ఆర్ లలిత కుమార్, ఇనిసెట్టి నాగరాజ్ గుప్తా, గుండు సూర్య, మల్లేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సనత్ నగర్ అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ జాయింట్ కన్వీనర్ శీలం శివలింగం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలు నిర్వాహకులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జెడ్ పి హెచ్ ఎస్ ను పరిశీలించిన తాసిల్దార్





**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 6 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశములతో ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ లో మధ్యాహ్న భోజనం సంబందించి రికార్డు లు, తయారుచేసిన భోజనం, బాసన్లు తోమే స్థలము, చేతులు కడుక్కునే స్థలము, తనిఖీ చేసి, స్కూల్ పిల్లలతో మద్యాహ్న భోజనం చేసిన తాసిల్దార్ ప్రసాద్ .

# అంగన్వాడి కేంద్రాలలో సరుకుల పంపిణీ



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 6 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ ) :**ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో ఆరు నెలల నుండి మూడు సంవత్సరం లోపు పిల్లలకు బాలమృతం, కోడిగుడ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనుకంటి చిన్న వెంకటి, వార్డ్ నెంబర్ కాలేశ్వరం రాకేష్ , ఏఎన్ఎం భవాని, ఎం ఎల్ హెచ్ పి గణేష్, అంగన్వాడీ టీచర్లు పద్మావతి ,ఆశలు, వివో లు, అంగన్వాడి ఆయా, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు,

# స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్



## డిఎస్పి రాములు

**కోరుట్ల ఫిబ్రవరి 6 ( ప్రజా మంటలు)** :ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెట్ పల్లి డిఎస్పి రాములు మాట్లాడుతూ... ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో సి.ఐ లు అనిల్ కుమార్,సురేష్ బాబు,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ దొంగతనం కేసులో భార్యాభర్తల అరెస్ట్

## ఆభరణాలు నగదు స్వాధీనం డీఎస్పీ రఘు చందర్



**జగిత్యాల ఫిబ్రవరి 6 (ప్రజా మంటలు)** :జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధరూర్ క్యాంపులో కోదండ రామాలయంలో ఈనెల 3న అర్ధరాత్రి సమయంలో ఆలయం తాళం పగలగొట్టి దేవుడికి సంబంధించిన బంగారు వెండి అభరణాలు హుండీ లోని నగదును దొంగిలించిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి రవిచంద్ర తెలిపారు. నిందితుల నుండి 4,357 నగదు తో పాటు దేవుడికి సంబంధించిన బంగారు మరియు వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరులతో ఆయన మాట్లాడారు ఆలయ పూజారి సముద్రాల జగన్మోహన్ ఆచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై ఎం సుప్రియ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో గాలింపు చేయగా శుక్రవారం పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా విచారించ గా దొంగతనానికి పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారని డిఎస్పి తెలిపారు నాగరాజు వడ్లూరి రజిత తదితరులను అరెస్టు చేసినట్లు తెలిపారు.

# ఇందుర్తి లో సోమవారం శ్రీ యాలాల మల్లికార్జునస్వామి జాతరకి అన్ని ఏర్పాట్లు పూర్తి



**చిగురుమామిడి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో కోరిన కోరికలు తీర్చే కోరమీసాల స్వామి శ్రీ యాలాల మల్లికార్జున స్వామి జాతర సోమవారం నిర్వహిస్తున్నట్లు జాతర ఉత్సవ కమిటీ యాదవ సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం రాత్రి బండ్లు తిరుగుట, రాత్రి దేవుని సుంకు వట్టుట సోమవారం పెద్దపట్నం జాతర శ్రీమల్లికార్జున స్వామీ మేడలమ్మ, గొల్ల కేతమ్మ కళ్యాణ మహోత్సవం జరుగును. అగ్నిగుండాల ప్రవేశం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు చుట్టువక్కల గ్రామాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకోవాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా టెంట్లు చలువ పందిళ్ళు, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు..

# లాయర్ స్వప్న హత్యపై మానవ హక్కుల కమిషన్ లో కేసు



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 06 ( ప్రజామంటలు)** :ఇటీవల సంచలనం సృష్టించిన లాయర్ స్వప్న హత్య పై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. ప్రముఖ మానవ హక్కుల అడ్వకేట్ రామారావు ఇమ్మనేని చేసిన ఫిర్యాదును స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ విచారణకు స్వీకరించింది. బాధితురాలు గతంలో పిర్యాదు చేసినప్పటికీ పోలీసులు స్పందించలేదని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మొయినా బాద్ సిఐ జి పవన్ కుమార్ రెడ్డి,ఎస్ఐ ఆర్ నర్సింహా రావు పై కేసు నమోదు చేయాలని డీజీపీ ని ఆదేశించాలని కమిషన్ ను కోరినట్లు రామారావు తెలిపారు. రామారావు ఇమ్మానేని పిర్యాదు పై స్పందించిన కమిషన్ కేసు నంబర్: 476/36/9/2026 గా నమోదు చేసింది. రాష్ట్రంలో ఇటీవల న్యాయవాదులపై దాడులు,హత్యలు సాధారణంగా మారాయని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలకై ప్రభుత్వాన్ని ఆదేశించాలని అడ్వకేట్ రామారావు ఇమ్మనేని ఎస్హెచ్ఆర్సీని కోరారు.

# ఆర్టీఐపై నిర్లక్ష్యం కమిషన్ ఆదేశాలతో కదిలిన

## జగిత్యాల జిల్లా అధికారులు




**జగిత్యాల (బుగ్గారం), ఫిబ్రవరి 06 (ప్రజా మంటలు):**జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాల్లో ఐదేళ్లుగా ఆర్టీఐ సమాచారాన్ని ఇవ్వని విషయం వెలుగులోకి వచ్చింది. చుక్క గంగారెడ్డి దాఖలు చేసిన ఆర్టీఐపై స్పందించకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కమిషన్ ఆదేశాల అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం డీపీవో కార్యాలయానికి నోటీసులు జారీ చేసి, రెండు రోజుల్లో కోరిన సమాచారం ఇవ్వాలని ఆదేశించింది.

# మహిళ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

## చేసిన సర్పంచ్ నల్ల నీరజ



**గొల్లపల్లి ఫిబ్రవరి 06ప్రజా (ప్రజా మంటలు)** :గొల్లపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మహిళ సంఘ భవన నిర్మాణాన్ని సర్పంచ నల్ల నీరజ సతీష్ రెడ్డి, భూమిపూజ చేశారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఈ జీఎస్ నిధుల ద్వారా 10 లక్షలు మంజూరు అయినట్టు తెలిపారుఈ కార్యక్రమంలో ఉప బుచ్చిరెడ్డివార్డ్ సభ్యులు జిపిఓ, జవహర్, ఏపిఎం రవివర్మ, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,సిసిలు మహేష్, గంగాధర్, శ్రీనివాస్, విఓఏ లు పుష్ప లత, జమున,లత, రాజమణి, గ్రామ మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యావర్ రోడ్డు విస్తరణకు ప్రభుత్వం హామీ

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల, ఫిబ్రవరి 06 (ప్రజా మంటలు):**జగిత్యాల మోతే రోడ్డులో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధే తన లక్ష్యమన్నారు. యావర్ రోడ్డును 100 అడుగుల రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నామని, భూమి కోల్పోయే వారికి ١ఐ= ద్వారా నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. యావర్ రోడ్డు విస్తరణ, ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, మినీ స్టేడియానికి స్థలం కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. ప్రభుత్వం తో కలిసి పనిచేసే కౌన్సిలర్లను గెలిపించాలని ప్రజలను కోరారు.

# ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థుల బ్యాంక్ సందర్శన...





**జగిత్యాల ఫిబ్రవరి 6 (ప్రజా మంటలు) :** పట్టణంలోని ప్రభుత్వ గర్ల్ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అశోక్ నగర్ బ్రాంచ్ ను సందర్శించి బ్యాంకింగ్ కార్యకలాపాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా బ్యాంకు సీనియర్ అసోసియేట్ గంగాధర్ విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత సేవింగ్ డిపాజిట్లు బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్ నగదు తీసుకోనుట లోన్లు మంజూరి మరియు బ్యాంకులో జరిగే వివిధ రకాల సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను బ్యాంకు మేనేజర్ అభినందించి విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు ఆపిల్ పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బోనగిరి దేవయ్య శ్రీనివాస రెడ్డి కరుణాకర్ సత్యనారాయణ అనిత తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరు






**జగిత్యాల, ఫిబ్రవరి 06 (ప్రజా మంటలు):**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించింది. టీఆర్ నగర్‌లో 10, 11వ వార్డుల అభ్యర్థులు ఎంఏ కాశీం, దేవేందర్ నాయక్‌కు, బీరయ్య గుడి సమీపంలో 18, 19, 20వ వార్డుల అభ్యర్థులు ఏనుగుల భూమయ్య, భారతి సంతోష్, చింత గంగాధర్‌కు మద్దతుగా ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమాల్లో జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని పలు మసీదుల వద్ద వార్డు అభ్యర్థులతో కలిసి ముస్లిం ఓటర్లను కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పాలనలో మైనార్టీలకు షాదీ ముబారక్, రంజాన్ తోఫా, కమ్యూనిటీ హాళ్లు వంటి సంక్షేమ పథకాలు అమలయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ ప్రచారంలో నాయకులు శీలం ప్రవీణ్, చిట్లి రమణ, మైనార్టీ నాయకులు ఆసిఫ్, ఇర్షద్, అబిద్, అభ్యర్థులు కొండ్ర అరుణ, గంగారం, ఆడెపు సత్యం, శ్రీపాద సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అండతోనే అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**రాయికల్, ఫిబ్రవరి 06 (ప్రజా మంటలు):**రాయికల్ మండలం ఆలూరు, రాజ్‌నగర్ గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున మంజూరు కాగా, ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భూమిపూజ నిర్వహించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షిస్తూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అధికార పార్టీ అండతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో మహిళా స్వయం సహాయక సంఘాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వల్బాపూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలన



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 06 ప్రజా మంటలు** :హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత, ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్ శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వారు పరిశీలించారు. భోజనం నాణ్యత, శుభ్రత, విద్యార్థులకు సరిపడ ఆహారం అందుతున్నదా అనే అంశంపై వారు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని పాఠశాల నిర్వాహకులకు వారు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎల్కతుర్తి మండల స్థాయి సీఎం కప్ పోటీలు



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 06 ప్రజా మంటలు** :ఎల్కతుర్తి మండల స్థాయి సీఎం కప్ పోటీ లో భాగంగా ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ అధ్యక్షతన. ముగింపు కార్యక్రమం మరియు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్కతుర్తి సర్పంచ్ మునిగడప లావణ్య, అలాగే గౌరవ అతిథులుగా మండల తహసిల్దార్ ప్రసాద్ రావు, మరియు ఎంఈఓ చదువుల సత్యనారాయణ, కార్మెల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ టి సి ఈ కార్యక్రమానికి హాజరై బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ముఖ్య అతిధులు సర్పంచ్ లావణ్య ఆటలలో గెలుపోటములు సహజమని ఓడిపోయిన వారు మళ్లీ ప్రయత్నించి తిరిగి గెలవాలని, గెలిచినవారు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో మరియు జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచి ఎల్కతుర్తికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. సభాధ్యక్షులు ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విజయవంతం రావడానికి కార్మెల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మరియు పి ఈ టి, పిడి ల కృషి ఫలితమేనని అన్నారు. గెలిచిన క్రీడాకారులు పై స్థాయిలో ఇంకా మెరుగైన ఫలితాలను తేవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు, టి. రాముడు, ఎం. ధనలక్ష్మి, కిరణ్ రావు, స్వరూప, దివ్య, శ్రీకాంత్, పాల్గొన్నారు, మండల స్థాయి విజేతలు. పురుషుల కబడ్డీ ఎల్కతుర్తి మరియు గోపాల్పూర్ సంయుక్త విజేతలు, మహిళల కబడ్డీ ప్రథమ బహుమతి ఎల్కతుర్తి ద్వితీయ బహుమతి బావుపెట్, వాలీబాల్ బాలుర ప్రథమ బహుమతి ఎల్కతుర్తి ద్వితీయ బహుమతి గోపాల్పూర్ బాలికల ప్రథమ బహుమతి బావుపేట్, ద్వితీయ బహుమతి ఎల్కతుర్తి, కోకో బాలుర ప్రథమ బహుమతి ఎల్కతుర్తి ద్వితీయ బహుమతి గోపాల్పూర్ బాలికల ప్రథమ బహుమతి ఎల్కతుర్తి ద్వితీయ బహుమతి దామెర గెలుపొందారు.

# హుస్నాబాద్ లోని 17 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ

## అభ్యర్థి కేడం లింగమూర్తి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, ఫిబ్రవరి6,(ప్రజా మంటలు) :**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ 17 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి లింగమూర్తికి వద్దుతు గా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ17 వ వార్డులో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే కేడం లింగమూర్తి చేతిగుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని హుస్నాబాద్ మున్సిపాలిటీ లో ఉన్న 20 కి 20 స్థానాలు గెలిపించి కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని హుస్నాబాద్ పట్టణంలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ,250 పడకల ఆసుపత్రి,ఇండస్ట్రియల్ పార్క్,గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్మాణం ,అర్బన్ ఫారెస్ట్ పార్క్, రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు,పట్టణ సుందరీకరణ ,చెరువుల అభివృద్ధి,మహిళకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి సెట్విన్ ద్వారా శిక్షణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఏటిసి,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ కార్డులు,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు,సన్న వడ్లుకు బోనస్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా రైతు రుణమాఫీ ఇలా పథకాలు అమలు అవుతున్నాయి10 సంవత్సరాల అభివృద్ధి రెండు సంవత్సరాల్లో జరిగింది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# సినీ పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం దిల్ రాజు మాతో మాట్లాడుతుంటారు

## మల్లు భట్టి విక్రమార్క

## సినీ రంగ అభివృద్ధిపై సలహాలు, సూచనలు ఇస్తుంటారన్న ఉప ముఖ్యమంత్రి

## టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా ప్రభుత్వం చేస్తుందని హామీ

## గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు బాధ్యతాయుతంగా తీసుకున్నారని వ్యాఖ్య



చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్ రాజు ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో మాట్లాడుతుంటారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సినీ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరపున ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నా సలహాలు, సూచనలు ఇస్తుంటారని, అందుకు ఆయనను అభినందిస్తున్నానని అన్నారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని హామీ ఇచ్చారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను కేంద్రంగా చేయాలనేది తమ ప్రభుత్వం సంకల్పమని అన్నారు. ఈ మేరకు బ్లూప్రింట్ సిద్ధం చేశామని తెలిపారు. సినిమా రంగం ద్వారా సామాజిక సందేశాలు ఇవ్వడంతో పాటు వాణిజ్య పరంగా లబ్ధి పొందవచ్చని అన్నారు. చిత్ర పరిశ్రమ ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని తెలిపారు. పరిశ్రమకు ఎలాంటి అవసరం వచ్చినా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రత్యేకంగా చెప్పమన్నారని తెలిపారు. వారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉన్నందున వారి తరపున చెబుతున్నానని అన్నారు. గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు ఓ బాధ్యతగా స్వీకరించారని అన్నారు.

